క్లుప్తంగా

'వెడ్మ బొజ్జు గెలుపుతో నెరవేరిన ఆశయం'



మాట్లాడుతున్న ఎంపీపీ అలెగ్జాండర్

కడెం: ఖానాపూర్ ఎమ్మెల్యేగా వెడ్మ బొజ్జు గెలవడంతో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయం నెరవేరిందని ఎంపీపీ అలెగ్జాండర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కేంద్రమాజీ మంత్రి వేణుగోపాలాచారి, ప్రస్తుత ఎమ్మెల్సీ దండె విఠల్, మాజీ ఏపీపీఎస్సీ సభ్యుడు రవీందర్ రావుల ఎత్తుగడలను నియోజవర్గ ప్రజలు చిత్తు చేశారన్నారు. నిరుపేద యువకుడిని ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశ్, మండల మాజీ అధ్యక్షుడు గొళ్ల వెంకటేశ్, నాయకులు ఇందూర్‌నేత, భూమేశ్, వాజీద్‌ఖాన్, ఇస్రూ, చాంద్‌పాషా, భూషణం పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి



విద్యార్థినులను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

భైంసాటౌన్: విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా రాణించాలని గురుకృపా వొకేషనల్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డా ముష్కం రామకృష్ణాగౌడ్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ సీట్లు పొందిన కళాశాలకు చెందిన విద్యార్థినులు తేజస్విని, పూజితతోపాటు మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బీఎస్సీ రేడియాలజీ విభాగంలో సీటు పొందిన కె.లతను సోమవారం కళాశాల యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు ముష్కం ప్రసన్నరాణి, కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, అధ్యాపకులు ఉన్నారు.

నర్సరీలు పకడ్బందీగా నిర్వహించాలి



మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

లోకేశ్వరం: గ్రామాల్లో నర్సరీలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సోలమాన్‌రాజ్ అన్నారు. మండలంలోని ధర్మోర, పంచగుడి, లోకేశ్వరం, రాజూర గ్రామాల నర్సరీలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ నర్సరీలో బెడ్లు తయారు చేసి ప్లాస్టిక్ కవర్లల్లో మట్టిని నింపాలన్నారు. ఆయన వెంట టీఏ శారద, ఎఫ్ఏ శ్రీనివాస్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన



తేమశాతాన్ని పరిశీలిస్తున్న ఏఈవో సురేశ్

కడెం: మండలంలోని లక్ష్మీపూర్, నవబ్‌పేట్ గ్రామాల్లో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఈవో సురేశ్ పరిశీలించారు. కేంద్రాల్లోకి తీసుకువచ్చే ధాన్యం తప్ప, తాలు లేకుండా చూసుకోవాలన్నారు. అకాల వర్షాలు ఉన్నందున టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

నిజాయతీ చాటిన ఆర్టీసీ డ్రైవర్

నిర్మల్‌టౌన్: బస్సులో ప్రయాణికుడు పోగొట్టుకున్న పర్సును తిరిగి అప్పగించి ఆర్టీసీ డ్రైవర్ నిజాయతీ చాటుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రయాణికుడు రాజ్‌కుమార్ నిర్మల్ బస్టాండ్ నుంచి సోమవారం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న బస్సెక్కాడు. ఎయిర్‌పోర్టు చేరుకున్నాక అందరూ దిగి వెళ్లారు. ఈ క్రమంలో డ్రైవర్ అసదుల్లా బస్సులో సీటు చూడగా పర్సు గమనించారు. అందులో రూ.3160 నగదు, రూ.10 విలువ చేసే సెల్‌ఫోన్ ఉంది. ఫోన్‌లో ఉన్న మిస్డ్ కాల్‌కు డ్రైవర్ తిరిగి ఫోన్ చేసి చెప్పాడు. బాధితుడు జేబీఎస్ బస్టాండ్ రావడంతో కంట్రోలర్ పోశెట్టి ఆ పర్సును అప్పగించాడు. ఈ సందర్భంగా డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గొల్లఘాట్‌కు మట్టిరోడ్డే దిక్కు

- గుంతలమయంగా రోడ్డు
- ప్రజలకు తప్పని తిప్పలు
- బీటీరోడ్డు వేయాలని ఎన్నికలు బహిష్కరించిన గిరిజనులు



బురదమయంగా గొల్లఘాట్ రోడ్డు



ఎన్నికలు బహిష్కరించి నిరసన తెలుపుతున్న గిరిజనులు

తాంసి: భీంపూర్ మండలంలోని గొల్లఘాట్ గిరిజన గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదు. మట్టిరోడ్డుపైనే ప్రయాణం చేస్తూ.. తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు అధ్వానంగా మారడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గిరిజన గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు కొన్నేళ్లుగా వేడుకుంటున్న ఎలాంటి ఫలితం లేదు. కొత్త పంచాయతీగా ఏర్పడిన గొల్లఘాట్ గ్రామానికి నేటికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో బహ్య ప్రపంచానికి దూరంగా ఉండాల్సి వస్తోంది. ప్రస్తుతం ఉన్న మట్టిరోడ్డు గుంతలమయంగా మారింది. మరమ్మతులు చేయడంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవడం లేదని వాపోతున్నారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను సైతం బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.

రవాణా సౌకర్యం లేదు..

గొల్లఘాట్ గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేదు. గ్రామస్తులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి, భీంపూర్ మండల కేంద్రానికి వెళ్లాలంటే నడవాల్సిందే. గ్రామం నుంచి దాదాపు నాలుగు కిలోమీటర్లు నడవాలి. పిప్పల్‌కోటి గ్రామానికి చేరుకుంటే తప్ప వాహనాలు అందుబాటులో ఉండవు. రోడ్డు మొత్తం గుంతలమయంగా మారడంతో ప్రైవేట్ వాహనదారులు రావడానికి ఆసక్తి చూపడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నడుచుకుంటూ.. వెళ్లాల్సిందే..

గొల్లఘాట్ గ్రామానికి ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారింది. రోడ్డుపై గ్రామస్తులు రాకపోకలు ఇబ్బందిగా మారింది. రాళ్లు, కంకర తెలడంతో కాలినడకన వెళ్లే వారు కూడా ఇబ్బంది పడుతున్నారు. పలుచోట్ల రోడ్డు కోతకు గురైంది. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, గ్రామస్తులు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి. అత్యవసర సమయంలో అంబులెన్స్ సైతం రాలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



ప్రస్తుతం గ్రామానికి ఉన్న మట్టి రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయడం చాలా ఇబ్బంది అవుతోంది. రాత్రిపూట వాహనాలు అదుపు తప్పుతున్నాయి. గ్రామం నుంచి పిప్పల్‌కోటి దర్గా వరకు బీటీరోడ్డు నిర్మాణం చేపట్టాలి.

– దీపక్ కుమార్, గొల్లఘాట్

బీటీ రోడ్డు వేయాలి



పిప్పల్‌కోటి నుంచి గొల్లఘాట్ గ్రామానికి వచ్చే రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. గతంలో నిర్మించిన రోడ్డుకు మరమ్మతులు చేయక గుంతలు పడ్డాయి. రోడ్డును బాగు చేయించాలని విన్నవించినా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. బీటీ రోడ్డు నిర్మించాలి.

– అఖిల్, గొల్లఘాట్

కార్యాలయం ఆవరణలో పిచ్చిమొక్కలు



ఇచ్చోడ: మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అరుణోదయ మండల సమాఖ్య కార్యాలయం. ఈకార్యాలయం ప్రధాన ద్వారం ముందు పిచ్చిమొక్కలతో నిండిపోయింది. మహిళా సమాఖ్య కార్యాలయం మహిళా సంఘాలు, కార్యాలయ సిబ్బందితో రోజు రద్దీగా ఉంటుంది. అయితే పిచ్చిమొక్కలు తొలగించడంలో అక్కడి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

మూలన పడిన చెత్తసేకరణ రిక్షాలు



తాంసి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు చెత్తసేకరణ రిక్షాలను పంపిణీ చేసింది. ఇంటింటా తిరుగుతూ చెత్తను సేకరించాల్సిన బండ్లు చాలా చోట్ల నిరుపయోగంగా మారాయి. తాంసి మండలంలోని సావర్గాంలో శిథిలావస్థకు చేరాయి. ఇప్పటికైనా అధికారులు ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



పాదయాత్రగా వెళ్తున్న నాయకులు



తాంసి: శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

తాంసి: కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన బీజేపీ అభ్యర్థి వెంకటరమణా రెడ్డిని జిల్లా బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట గందే విజయ్ కుమార్, గుమ్మడి భీంరెడ్డి, ప్రవీణ్ ఉన్నారు.

బీజేపీ నాయకుల పాదయాత్ర

ఆదిలాబాద్: ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పాయల్ శంకర్ విజయం సాధించడం పట్ల జిల్లా కేంద్రానికి చెందిన పలువురు బీజేపీ యువ నాయకులు సోమవారం పాదయాత్ర చేపట్టారు. పట్టణంలోని మహాలక్ష్మివాడ కాలనీ నుంచి జైనథ్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవస్థానానికి పాదయాత్రగా వెళ్లారు. పాదయాత్ర చేసిన వారిలో నాయకులు స్వప్నిల్, అక్షయ్, లోమేష్, నరేశ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

'సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు'

నేరడిగొండ: అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న తన గెలుపుకు సహకరించిన పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి తన వం కృషి చేస్తానని పేర్కొన్నారు.

అనిల్‌జాదవ్‌ను కలిసిన నాయకులు



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

తాంసి: బోథ్ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనిల్ జాదవ్‌ను సోమవారం తాంసి మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కన్వీనర్ అరుణ్ కుమార్, జెడ్పీటీసీ రాజు మండల నాయకులతో కలిసి నేరడిగొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట నాయకులు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు కేశవ్ రెడ్డి, వెంకన్న, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వెడ్మ బొజ్జు గ్రామంలో సంబురాలు



తల్లిదండ్రులకు స్వీట్లు తినిపిస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఖానాపూర్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన బొజ్జు పటేల్ గ్రామమైన కల్లూరుగూడలో సంబురాలు జరుపుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమ కొడుకు ఎన్నికల్లో గెలుపొందడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తల్లిదండ్రులు తెలిపారు. ఏజెన్సీ గ్రామం నుంచి తమ కొడుకు గెలుపొందడం ఎంతో గర్వంగా ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో దూట రాజేశ్వర్, గ్రామస్తులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



సంబురాలు జరుపుకుంటున్న గ్రామస్తులు

నార్నూర్: ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోవ లక్ష్మి గెలుపొందడంతో మండలంలోని సర్పంచ్ రాథోడ్ సావీందర్ ఆధ్వర్యంలో సోమవారం రాజులగూడ గ్రామంలో సంబురాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా కోవ లక్ష్మి 23,110 మెజార్టీతో గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల తనిఖీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న జీసీడీవో ఛాయ

బోథ్: బోథ్ మండలంలోని ఆశ్రమ బాలికల పాఠశాల, గిరిజన ప్రాథమిక పాఠశాలను జీసీడీవో మెస్రం ఛాయ సోమవారం తనిఖీ చేశారు. రోజువారీ నిర్వహిస్తున్న పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు, పరీక్షలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై విద్యార్థులు (ఏ) గ్రేడ్ సాధించాలని తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.

తలమడుగు: మండలంలోని ఉమ్రీ బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం జీసీడీవో మెస్రం ఛాయ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇప్పటి నుంచే వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ సిలబస్ ఎంత వరకు అయిందో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ఆమె వెంట హెచ్‌ఎం సరస్వతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

'ఇచ్చిన హామీలు అమలు చేస్తాం'

బోథ్: ప్రజల తీర్పును గౌరవించి, ఇచ్చిన హామీలను అమలు చేస్తామని బోథ్ ఎమ్మెల్యేగా గెలిచిన అడే గజేందర్ అన్నారు. గురువారం బోథ్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో టపాకాయలు పేల్చి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. నా గెలుపునకు కష్టపడి పని చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోథ్ బ్లాక్ కమిటీ అధ్యక్షుడు ప్రఫుల్‌రెడ్డి, అధికార ప్రతినిధి పసుల చంటి, కుర్మే మహేందర్, వసంత్, మహమ్మద్, షేక్ నాజర్, వినయ్ రెడ్డి, రమేశ్, అరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: మావల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అభిమాన్ ఆదివారం గుండెపోటుతో మరణించడంతో సోమవారం ఎమ్మెల్యే జోగు రామన్న ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నల్ల రాజేశ్వర్, తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

బేల: విద్యుత్ సంస్థలో ఆదిలాబాద్ సర్కిల్‌లో పనిచేస్తున్న అన్‌మ్యాన్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని విద్యుత్‌శాఖ ఆదిలాబాద్ టీఎస్ఈఈయూ327 ఐఎన్‌టీయూసీ రిజినల్ సెక్రటరీ మోసం రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 24గంటలు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవతో చూపుతున్న అన్‌మ్యాన్ కార్మికుల వేతనాలు ఐదు నెలల నుంచి పెండింగ్ ఉన్నాయన్నారు. వీరి వేతనాలపై జిల్లా స్థాయి అధికారులను అడిగితే సంబంధం లేదని, సొసైటీ వారికి తెలుసని సమాధానం దాట వేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అన్‌మ్యాన్‌లు జమ్ము, హబిబ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

'సీఎం అహంకారానికి గుణపాఠం'



సంబురాలు చేసుకుంటున్న నాయకులు

ఎదులాపురం: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సీఎం కేసీఆర్ అహంకారానికి గుణపాఠమని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. విలాస్ అన్నారు. కాంగ్రెస్ విజయం సాధించడాన్ని స్వాగతిస్తూ జిల్లా కేంద్రంలో సోమవారం ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని విమర్శించారు. కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆర్టీసీలో మళ్లీ కార్మిక సంఘాలను పునరుద్ధరిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్, చిలుకా దేవిదాస్, కుంటాల రాములు, జాషువా, భాస్కర్, కేశవ్, రమేశ్, గణపతి, సదానంద్, చింటూ పాల్గొన్నారు.

మహిళల చట్టాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సఖీ కేంద్ర నిర్వాహకులు

తలమడుగు: మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలని సఖీ కేంద్ర అడ్మినిస్ట్రేటర్ సరస్వతి అన్నారు. సోమవారం మండలంలోని దేవపూర్, పునగూడ, ఉమ్రీ గ్రామాల్లోని విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పించారు. స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రచారోద్యమం, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందరూ ఆడ మగ వ్యత్యాసం లేకుండా సమానత్వంతో మెలగాలన్నారు. సఖీ కేంద్రం అందించే ఐదు రకాల సేవల గురించి వివరించారు. పోక్సో చట్టం, బాల్య వివాహ చట్టం, గృహహింస చట్టం, సైబర్ క్రైం నేరాలుపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది కృష్ణవేణి, కోటేశ్వర్, స్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్స్ పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపుపై అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ప్రిన్సిపాళ్లు

ఆదిలాబాద్‌టౌన్: డిగ్రీ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మరింతగా పెంచాలనే ఉద్దేశంతో ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల, గిరిజన సంక్షేమ డిగ్రీ గురుకుల కళాశాలలు సోమవారం సంయుక్తంగా అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఐదేళ్ల ఈ ఒప్పందంలో భాగంగా ఆయా కళాశాలలు సెమినార్లు, కార్యశాలలు సంయుక్తంగా నిర్వహించనున్నారు. అధ్యాపకులు విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు చేపట్టనున్నారు. పరిశోధనల్లోనూ పరస్పర సహకారం, సమన్వయం చేసుకోనున్నారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ అచ్చి శ్రీనివాస్, లక్ష్మిప్రసన్న అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్ అధ్యాపకులు రడావు సంతోష్ కుమార్, నర్సింగరావు, రమేశ్, అనిత, జోత్స్న, దయాకర్, తిరుపతి పాల్గొన్నారు.

గ్రామాల శుభ్రత పాటించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రావు

తానూరు: గ్రామాల శుభ్రత పాటించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పల్లెల్లో మురుగు కాల్వలను సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గతంలో జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించిన రికార్డులు, మాస్టర్‌లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందాలు మండలానికి రానున్నట్లు తెలిపారు. ఎంపీవో మోహన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.